# కాలనాగు



రచన:

శ్రీ వద్దిపర్తి సూర్యనారాయణ

"శారదా! శారదా!!"

వస్తున్నాను. చేతిలోను మల్లెపూలదండ పిన్నులో పుట్టుకుంటూ వచ్చింది శారద.

పిలిస్తే వినబడలేదా! మల్లెపూలు పెట్టుకుంటూ వస్తున్న శారదను చూసి, పిలిస్తే వినబడలేదా; ఎవరికోసం సింగారించుకొంటున్నావు కోపంగా అన్నాడు సుధాకర్. భర్త మాటలకు కన్నీరు కారుస్తూ అలాగే నిలబడి పోయింది శారద. శిగలో మల్లెపూలు దండ కింద బడిపోయింది తనకు తెలియకుండానే. పెళ్ళయిన రెండునెళ్ళకే చూపింది నరకం. అంత యిష్టంలేనివారు ఎలా పెళ్ళి చేసుకొన్నారో తెలియదు. ఏం అలా నిల్చున్నావు? భర్త వచ్చేసరికి కొంచెం కాఫీ పోయాలని తెలియదా! ఆ మాటకు మెల్లిగా వంట యింట్లోకి వెళ్ళి కాఫీ తెచ్చి యిచ్చింది. కాఫీ తాగి బయటకు వెళ్ళిపోయాడు సుధాకర్.

* * *

గతం జ్ఞప్తికి వచ్చింది శారదకు. పెళ్ళి చూపులో— సుధాకర్‌ని చూసి ఎంతో ఆనందించింది. మంచి ఉద్యోగం చేస్తున్నాడు, ఎంతో అందగాడు, కట్నం ఎక్కువ అని ముందు నాన్న వనగినా కూతురు యిష్టపడ్డదని వాళ్ళు కోరుకొన్న కట్నం ఇచ్చాడు. కాపురం గురించి శారద ఎన్నో కలలు కన్నది. ఆయన ఆఫీసునుండి రాగానే తాను అందంగా అలంకరించుకొని శ్రీవారి రాకకోసం చూస్తూ స్వాగతం పలికేది. సాయంత్రం షికారుకు వెళ్ళాలి. ఆయన తాను తన్ని ఆయనను వెక్కిరించుకొని చిలిపికజ్జాలు పెట్టుకొని ఆనందంగా కాలం గడపాలని ఎన్నో కలలు కన్నది. చిలిపిగా హాస్యం ఆడబోతే, తన భర్త సుధాకరం కోపంగా నాకు ఇలాంటి వేషాలు కిట్టవు అన్నాడు కోపంగా. ఒకనాడు తెలియక, ఏమండి, మన ఎదురింటాయన చూడండి! ఎంతో అందంగా వున్నాడు. ఎమ్. ఏ., చదివాడు. చక్కగా స్కూటరుమీద భార్య బిడ్డలు సినిమాకి వెళుతున్నారు. మీరు ఒక స్కూటరు కొనండి! అని అంది. దాని జవాబుగా శారద రెండు బుగ్గలు వాచిపోయినాయి. వాడు బాగా చదువుకొన్నాడుగా, వాడితోనే స్కూటరు మీద వెళ్ళు! నీకు మొగుడెందుకు? అని అనగానే పాపం శారదకు చెప్పలేనంత ఏడ్పువచ్చింది. పుట్టినప్పటినుండి తనవంటా ఎవరూ చెయ్యి ఎత్తలేదు ఇంతవరకు. ఎంతో అభిమానం దెబ్బ తిన్నది శారదకు. సుధాకర్ ఆఫీసునుండి వచ్చి చక్కగా భోంచేసి ముసుగేసుకొని పడుకొంటాడు, కనీసం భోజనం అయినా చేయమనడు. పాపం అలాగే పడుకుంటాది. ఇలా ఎన్నిపార్లో దెబ్బలు, మాటలు పడుతుంది. అవసరమంటే తండ్రి దగ్గిర నుండి డబ్బు తెచ్చేది, ఇచ్చేది, ఒకసారి

శారద కిన్నవారి యింటికి వెళ్ళి డబ్బు అడిగితే, ఏమే మా దగ్గర ఏమైనా గనులున్నాయా? నీ కట్నం గురించే బోలెడు అప్పులు పాలయిపోయాము, అది చాలక యింకా డబ్బు పంపమని ఏమిటో ఈ ఉత్తరాలు? అని తల్లి దండ్రులు దెబ్బలాడారు........

ఆ తరువాత భర్త ఎన్ని బాధలు పెట్టినా తల్లి దండ్రులకు తెలుపలేదు. అలా బాధలు పడేది శారద. మరునాడు తలుపుమీద శబ్దమయింది. ఎవరని తలుపు తీసింది శారద. తన చిన్ననాటి స్నేహితుడు మురళీ, అతనిభార్య వచ్చారు. ఏం శారదా! నన్ను పోల్చుకో లేదా? నేను నీ చిన్ననాటి స్నేహితుడని మురళీని. ఇదిగో ఈమె నా శ్రీమతి, అని పరిచయం చేసాడు. అరెరె నేను పోల్చుకో లేక పోయాను. రండి! లోపలికి, అని కూర్చోపెట్టి, కాఫీలు తెచ్చి యిచ్చింది. ఇంత హటాత్తుగా ఎలా వచ్చారు అని అడిగింది శారద, మా శ్రీమతి అక్కయ్యగారు ఇక్కడే మీ వీధితోనే వుంటున్నారట! అంతలోకి నీవు గుర్తుకు వచ్చావు శారద. అంటూ నవ్వుతూ జవాబు చెప్పాడు. వాళ్ళ అనురాగ దాంపత్యానికి సరదా పడుతూ, కుశల ప్రశ్నలు అడిగింది. ఇంతలో సుధాకర్ వచ్చాడు. ఎవరు వాళ్ళు అని అడిగాడు. ఇతను మా గిరిజక్క మరిది. మురళీ, ఈవిడ అతని శ్రీమతి, అని వాళ్ళకు పరిచయం చేసింది శారద. ఓహో! అలాగా అనుకుంటూ లోపలికెళ్ళి పోయాడు. అతని ప్రవర్తనకు సిగ్గు పడిపోయింది. మురళీ ఏవి అనుకొంటాడో, ఈ మనిషికి బుద్ధి లేదు. ఛీ! అనుకొంది.... మరి కాసేపుండి వాళ్ళు వెళ్ళిపోయారు. రండి భోజనానికి అని అంది భర్తను. నేను రాను భోజనానికి. అయినా నీ పాత ప్రియుని కబుర్లు. ఛీ! ఛీ! అదేమి మాటలు, చిన్నప్పటునుంచి మురళీని అన్నలాగ భావించేను. ఇవేమి పాడు మాటలండి, రామ-రామ! అంది శారద. ఓహో చిన్ననాట నుండి ఎరుగుదువన్న మాట! అక్క మరిదిని, అన్నలాగ భావించేనా ఎలాంటి దావా! నంగనాచి వేషాలు వేయకు ఇక్కడ. నాకు తెలియకుండా రావలసిన భాగోతం ఏమిటి? ఎన్నాళ్ళనుంచి సాగుతుంది, ఈ నాటకం! అన్న భర్త విషపు మాటలు ఇష్టపడక, వంటిట్లోకి వెళ్ళిపోయింది శారద. ఆవేళ అన్నం తినాలనిపించలేదు. వంటిల్లు సర్ది, గ్లాసులోనుంచి నీళ్ళు త్రాగి, భర్త మంచం దగ్గర పడుకోడం ఇష్టం లేక, కిందని చాప మీద పడుకొంది ఆ ఇల్లాలు అది చూసి ఊరుకోక సుధాకర్ ఏం నీ ప్రియుడు రాత్రికి వస్తాడా? అని అనగానే, సహించలేక మీ అమ్మ మీ చెల్లి వాళ్ళకే ఇటువంటి బుద్ధులు వుడతాయి, అని అన్నది సహించలేక. ఏయ్! ఎంత ధైర్యం నీకు, "నా వాళ్ళనే" అంటావా! అని ముందుకు రాబోయిన, భర్తను ఆగండి, ఇంతవరకు మీ బాధలు, మాటలు సహించాను. నాలో సహనం నశించిపోయింది. ఇక మీకు నాకు ఋణం తీరిపోయింది, అని హటాత్తుగా ఒక కేక వేసి, కింద పడి ప్రాణం విడిచింది.

ఇలాంటి బ్రతుకులు, దాంపత్యంలో, పగవాళ్ళకీ వుండకూడదు .... స్త్రీ అంటే, పరమ పవిత్రురాలు, సహనానికి సేవకి, కారుణ్యానికి మరో పేరు. అటువంటి ఇల్లాలిని బాధించే మగవారు తెలివి తెచ్చుకోవాలి! అపుడే-సంసార జీవితం....సుందర స్వప్న అవుతుంది!!........




మేలైన పొగాకుతో, అత్యుత్తమమైన ఆకులతో, నిపుణులైన పనివారులచే తయారు చేస్తున్నాము.

★

మల్లిస్సేరి బీడీలు

అత్యుత్తమమైనదని లక్షలాది ప్రజలు వాడుతున్నారు

Grams: "Mallisseri" Phone: 24031

**Mallisseri Beedi Works**

SULLIVAN STREET. COIMBATORE-641 001.